బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి పరుగులు

● ఎమ్మెల్యే అభ్యర్థి ముఠా గోపాల్

నాగమయ్యకుంటలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ముఠా గోపాల్

ముషీరాబాద్/ చిక్కడపల్లి/ కవాడిగూడ , నవంబర్ 17: మౌలిక సౌదుపాయాల కల్పనతోపాటు విశేషమైన అభివృద్ధి పనులు చేపట్టి భాగ్యనగర ఖ్యాతిని పెంచిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. పదేండ్లలో హైదరాబాద్ నగరంలో జరిగిన అభివృద్ధిని ఎందరో ప్రముఖులు ప్రశంసిస్తున్న తీరు బీఆర్ఎస్ పాలనకు అద్దం పడుతుందని, పని చేసే ప్రభుత్వానికి ఓటర్లు బాసటగా నిలవాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఆయన పార్టీ నేతలతో కలిసి అడిక్‌మెట్ డివిజన్ నాగమయ్యకుంట బస్తీల్లో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ముఠా జయసింహ, బి. శ్రీనివాస్‌రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, చంద్రశేఖర్, కె. సురేందర్, రవియాదవ్, శ్యామ్‌సుందర్, అనూరాధ, సాయి ప్రసన్న, మంగ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు విశేష స్పందన..

ముషీరాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ముఠా గోపాల్ నిర్వహిస్తున్న ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుంది. శుక్రవారం రాంనగర్ డివిజన్‌లో బాగ్‌లింగంపల్లిలోని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నెహ్రూనగర్– ఏ , సూర్యనగర్, చిక్కడపల్లి అరోరా కాలేజీ లైన్‌లో ప్రచారం ముమ్మరంగా కొనసాగింది. ఈ సందర్భంగా ముఠా గోపాల్ మాట్లాడుతూ ప్రచారంలో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ, డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్.మోజస్, మన్నే దామోదర్‌రెడ్డి.డివిజన్ ఇన్‌చార్జులు శివముదిరాజ్, భిక్షపతి, బీఆర్ఎస్ నాయకులు బబ్లూ, తెలంగాణ హౌస్‌ఫెడ్ డైరెక్టర్ కిషన్‌రావు, ఎం. ఎంవి. జనార్దన్, టెంపుల్ జనార్దన్, ఎం.మురళి, నాగభూషణం, ఆర్.జైదేవ్, కల్యాణ్ నాయక్, శివకుమార్ యాదవ్, నిధిన్, బాలాజీ, ప్రేమ్, గోపి పాల్గొన్నారు.

దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట..

దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేసిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ముఠా గోపాల్ అన్నారు. తెలంగాణకు మొదటి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే దివ్యాంగులకు ఫించన్‌ను 5 వందల నుండి 15 వందల వరకు పెంచారని, ప్రస్తుతం ఈ ఫించన్‌ను రూ. 4,016లకు పెంచి అండగా నిలిచారని అన్నారు. ఈ మేరకు శుక్రవారం ముషీరాబాద్‌లోని కశిష్ ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్యే ముఠా గోపాల్ గెలుపుకు మద్దతునిస్తూ దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే ముఠా గోపాల్‌ను దివ్యాంగుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు తు డుం రాజేందర్, రాష్ట్ర అధ్యక్షుడు, ముషీరాబాద్ నియోజక వర్గం ఇన్‌చార్జి దైనంపల్లి మల్లికార్జున్ గజమాలతో సత్కరించారు. దివ్యాంగుల కార్పొరేషన్ ద్వారా దేశంలోనే మొదటిసారిగా రూ. 9 కోట్లతో దివ్యాంగులకు 3 చక్రాల మోటార్ వాహనాలు బ్యాటరీ వీల్ చైర్లు తదితర పరికరాలు అందించి దివ్యాంగుల జీవితాలు మెరుగుకావడానికి కృషి చేశామని అన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాలను దృష్టిలో పెట్టుకొని బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. దివ్యాంగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మల్లికార్జున్, బీఆర్ఎస్ నాయకుడు ముఠా జయసింహ, ముచ్చకుర్తి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

సూర్యనగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి ముఠా గోపాల్

సూర్యనగర్‌లో ముఠా గోపాల్‌కు హారతిచ్చి స్వాగతం పలుకుతున్న మహిళ

ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడుతున్న ముఠా గోపాల్



దివ్యాంగులతో ఎమ్మెల్యే ముఠా గోపాల్, ముఠా జయసింహ..

బీఆర్ఎస్ అభ్యర్థి ముఠా గోపాల్‌కే మద్దతు

చిక్కడపల్లి, నవంబర్ 17 : బీఆర్ఎస్ అభ్యర్థి ముఠా గోపాల్‌కు బస్తీలు, కాలనీలు, అపార్ట్‌మెంట్ వాసుల నుంచి సంపూర్ణ మద్దుతు లభిస్తుంది. గాంధీనగర్ డివిజన్‌లోని అరుణోదయ అపార్ట్‌మెంట్స్ కమిటీ బీఆర్ఎస్ అభ్యర్థి ముఠా గోపాల్‌కు సంపూర్ణ మద్దతు తెలిపింది. శుక్రవారం బీఆర్ఎస్ నాయకుడు ఇ.సాయి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ హాజరయ్యారు. అపార్ట్‌మెంట్ కమిటీ సభ్యులు వెంకటరమణ, రణవీర్ సింగ్, నర్సింహులు , సుధాకర్ , సంపూర్ణ మద్దుతు ప్రకటించారు. పార్టీ డివిజన్ అధ్యక్షుడు రాకేశ్‌కుమార్, ఎర్రం శ్రీనివాస్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొని మాట్లాడుతున్న ముఠా జయసింహ

ముఠా గోపాల్‌కు మద్దతుగా ప్రచారం

నాగమయ్యకుంటలో బీఆర్ఎస్ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న మాజీ కార్పొరేటర్ వి. శ్రీనివాస్‌రెడ్డి

అడిక్‌మెట్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ మహిళా నేతలు

గాంధీనగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు రాకేశ్, శ్రీధర్‌రెడ్డి

అముషీరాబాద్/చిక్కడపల్లి, నవంబర్ 17: అడిక్‌మెట్ డివిజన్ నాగమయ్యకుంటలో మాజీ కార్పొరేటర్ వి. శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నేత ముఠఊ జయసింహ పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

గాంధీనగర్‌లో.. గాంధీనగర్ డివిజన్‌లో శుక్రవారం బీఆర్ఎస్ ముఠా గోపాల్‌కు మద్దతుగా పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఎం. రాకేశ్‌కుమార్, మాజీ కార్పొరేటర్ ముఠా పద్మ, పార్టీ సీనియర్ నాయకుడు బీఎన్ శ్రీనివాస్ యాదవ్, డివిజన్ ఇన్‌చార్జులు అజయ్‌ముదిరాజ్, బొట్టు శ్రీను, నాయకులు ముఠా నరేశ్, శ్రీనివాస్‌గుప్తా తదితరులు ప్రచారం నిర్వహించారు.

తెలుగు సాహితీ సంపద ఎంతో గొప్పది

పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్ జీవిత చరిత్ర ఆధారంగా ప్రముఖ రచయిత్రి ఆచార్య కొలకలూరి మధుజ్యోతి రచించిన బాబుజి పుస్తకాన్ని శుక్రవారం మాజీ ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు ఆవిష్కరించారు. తన నివాసంలో జరిగిన కార్యక్రమంలో హిందీలోకి అనువదించిన బాబుజి పుస్తకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. త్యాగరాయగాన సభ అధ్యక్షుడు వీఎస్ కళా జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆచార్య కొలకలూరి ఇనాక్, పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త, పబ్బా వైకుంఠము, పారనంది నిర్మల, కొలకలూరి శ్రీకిరణ్ పాల్గొన్నారు. – ముషీరాబాద్, నవంబర్ 17

20న గ్రంథావిష్కరణ ..

చిక్కడపల్లి, నవంబర్17 : నవ్య సాహితీ సమితి ఆధ్వర్యంలో ఈ నెల 20న ప్రముఖ కవి, తెలుగు విశ్వవిద్యాలయ కీర్తి పురస్కార గ్రహీత డాక్టర్ మాదిరాజు బ్రహ్మానంద రావు రచించిన 'వింటూ ఉంటే చెబుతూ ఉంటా' గ్రంథావిష్కరణ సభ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సమితి సంస్థ ఉపాధ్యక్షుడు వేమరాజు విజయ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం చిక్కడపల్లిలోని సమితి కార్యలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సోమవారం సాయంత్రం 6 గంటలకు సుల్తాన్‌బజార్‌ల శ్రీ కృష్ణదేవరాయ తెలుగు భాషా నిలయంలో నిర్వహించే ఈ సభాకార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా తెలంగాణ ప్రభుత్వ సలహాదారుడు డాక్టర్ కె.వి. రమణాచారి హాజరై గ్రంథాన్ని ఆవిష్కరిస్తారని తెలిపారు. సమితి అధ్యక్షుడు ఆచార్య ఫణీంద్ర ఆధ్యక్షతన జరిగిన ఈ సభాకార్యక్రంలో ప్రముఖ సాహితీవేత్తలు డాక్టర్ సంగనభట్ల నరసయ్య, దత్తాత్రేయశర్మ, ప్రముఖ కవులు తుమ్మూరి రామమోహనరావు, తాళ్లపల్లి మురళీధర్‌గౌడ్ తదితరులు హాజరవుతారని తెలిపారు.